మెల్లిగా పాకలోంచి జారుకున్నాడు.

ఇది జరిగి ఇరవై రోజులయింది. ఈలోపు ఊళ్లో పెద్ద మార్పులేమీ లేవుగాని కరణంగారి మరణ జాబితాలో కోటయ్య పేరు చేరింది. ఊళ్లో కుర్రాళ్లు ఆడుకుంటానికొక పిచ్చిది దొరికింది.

పాపం! కావేటి—పిచ్చిముండ — అని ముత్తైదువులు ముద్ద వేస్తారు. వాటిని కావేటి పక్కనున్న కుక్కకు పారేస్తుంది. ఆ కుక్క తింటుంటే మెతుకు లేకుండా తింటుంది. అంచేతే ఆ కుక్కెప్పుడూ ఊరంతా తనతోపాటు తిరుగుతుంది. లోతుకు పోయిన కళ్ల వంక ఎవరన్నా చూస్తే గట్టిగా ఓ అరుపులాటి నవ్వు నవ్వుతుంది.

ఎవరైనా ఏపాత చీరన్నా ఇస్తే పుచ్చుకోదు. తన చీరలో ఓకొంచెం ముక్క చింపి ఎదురిస్తుంది.

రాత్రి పన్నెండు ఒంటిగంటకు ఊరి చివరి తాడి చెట్ల దగ్గరకెళ్లి 'మావో! మావో!' అని కూనిరాగాలు తీస్తుంది.

నవ్వుతుంది, ఏడుస్తుంది నవ్వుతూ ఏడుస్తూ పిల్లల్ని నవ్విస్తుంది. పిల్లలు మొర మొరాలు పెడితే తింటుంది. కణికముక్కలు కొరికి ఊస్తుంది. జుట్టు పీక్కుంటుంది— ఇవేవీ చేసినా చేయకపోయినా భద్రయ్య ఇంటిముందు వాలేసుకూర్చుంటుంది— ఎవ్వరూ లోపలి కెళ్లనివ్వరు. ఎవరన్నా పెద్దవాళ్లు అరుగుమీద కూర్చుంటే వాళ్లముందు ఉపన్యాసమిస్తుంది. డబ్బు అడుగుతుంది. ఇస్తే మొహాన్నేసి కొడుతుంది.

ఓరోజు తుంగభద్రయ్య అరుగుమీద వీధి గుమ్మం దగ్గరెవ్వరూ లేరు. మధ్యాహ్నం ఒంటిగంటయింది. భద్రయ్య కొడుకు, భద్రయ్య గదిలో మంచంమీద నిద్రపోతున్నాడు. తిన్నగా పిచ్చిది లోపలి కెళ్లింది. భద్రయ్య కొడుకు పక్కని పడుకుంది. వికటంగా నవ్వుతూ, గట్టిగా అరవటం మొదలెట్టింది.

'అహ్హాహ్హా—నేను భద్రయ్య పెళ్లాన్ని భద్రయ్య కోడల్ని' ఈ అరుపుకు భద్రయ్య కొడుకు లేచాడు. ఆడమగా అంతా పరుగెత్తుకొచ్చారు.

పిచ్చిది! పిచ్చిది! కేకలు. పిచ్చిది.

భద్రయ్య కొడుకుమీద పడింది. జుట్టు పీకేసింది. బుగ్గ రక్తం వొచ్చేటట్టు గట్టిగా కొరికింది. ఒళ్లంతా అంగిన వాటల్లా గాట్లు పెట్టింది. 'అహ్హాహ్హా! నేను భద్రయ్య పెళ్లాన్ని, నేను భద్రయ్య కోడల్ని. ఈ మంచాలు నావి, ఈ ఇల్లు నాది—' అరుపులు 'పిచ్చిది పిచ్చిది' ఈ గందరగోళంలో పిచ్చిదానికూడా వచ్చిన కుక్క వీధిలోకి జారుకుంది— పాతో పాతో మని కేకలు.

నలుగురు మనుషులు పిచ్చిదాన్ని మంచం మీద నుంచి లాగబోయారు. మంచంపుకోల గట్టిగా పట్టుకుంది. అది విరిగింది. బలవంతాన తీసుకొచ్చి వీధిలో గిరాటేశారు 'అమ్మో!' అంది.

అంతా తలో మాట అంటున్నారు. 'ఇన్నాళ్లూ ఏదో పిచ్చిది, దాని మానాన్న అది బతుకుతోందనుకున్నాం' 'కాని ఇలాంటి దౌర్జన్యాలైతే ప్రమాదమే. ఊళ్లోవాళ్లెవరూ కాపరాలు చేసుకో నక్కర్లేదు.'

ఇంతలో తేరుకున్న భద్రయ్య కొడుకు లోపలనుంచి తాటాజువ్వలా దూసుకొచ్చాడు. జవ్వక్కర తీసికొచ్చి ఎండి అట్టకట్టిన పిచ్చిదాని నెత్తిమీద ఒక్కపేటు వేశాడు. తల రెండుగా విచ్చింది. ఒళ్లంతా కుంకుమరంగు జల్లింది. రెండు చెవులమీద నుంచి కదడ కంగళ్లుగా, హృదయం ఉన్న వాళ్లని కరిగించేదిగా ఏదో ఎర్రగా పడుతుంది.

అంతలో అంతా భద్రయ్య కొడుకుని పట్టుకొని చేడా మడా తిట్టటం మొదలెట్టారు.

'పిచ్చిముండ దానికేం తెలుసు' అనొకరు, కొంచెం తెగించి 'మున్సబు వీ జాజా చేసిన నిర్వాకమే' అని ఇంకొకరు, మాటిపోటుగా పొడుస్తున్నారు.

మెలికలు తిరిగి నేలను కూలిన కావేటి దాహం అన్నట్టుగా నోరు చాచింది. ఎదురుగా నిలబడ్డ ఓ చిన్న బాబు వంక అలా చూస్తోంది. తలలోంచి రక్తం కావేటిని పొడుస్తోంది...అంతలో ఎవరో ఒక తప్పాలాతో నీళ్లు పట్టుకొచ్చి ఆ బాబు చేతికిచ్చి పోయ్యమన్నారు. ఆ బాబు నోటి మీద అలా నీళ్లు పోస్తున్నాడు. కావేటి రక్తంలోంచి అలా చూస్తోంది. రక్తం నీటితో కలసి అలా రోడ్డుపై పాకుతోంది. ●

